# దేవుడంటే భయం

ఇ. ఎస్. మూర్తి



ఎడిటర్స్ రూములో కూర్చుని పురుషోత్తమరావుగారి పిలుపుకోసం దిక్కుదిక్కుమంటూ చూస్తూంది రాధ. పురుషోత్తమ రావుగారు ఒక టెక్స్‌టైల్స్ మానేజింగ్ డైరెక్టర్. ఆయన ఆఫీసులోనే పనిచేస్తున్నసూర్యం అని పిలవబడే సూర్యనారాయణ భార్య రాధ. సూర్యాన్ని ఏదో ఆఫీసు గొడవల మూలంగా ఉద్యోగంలోంచి తీసేశారని తెలిసి తనకి దూరపు బంధువు, వరసకి

పెదతండ్రి అయిన పురుషోత్తమరావు [illegible] రాధ.

"అయ్యగారు రమ్మంటున్నారమ్మా మిమ్మల్ని" అని ప్యూన్ చెప్పగానే ఉలిక్కిపడి ఆలోచనల్లోంచి తేరుకుని తిన్నగా 'మానేజింగ్ డైరెక్టర్' అని బోర్డున్న గది దగ్గరకు వెళ్లి ఆగింది. ఈ ఆఫీసు రాధకి పరిచయమున్నదే. పెళ్లవని క్రితం తనూ ఇక్కడే పనిచేసి పురుషోత్తమరావుగారి చేత తన తెలివి తేటలకి మెప్పు కూడా పొందింది. నిజానికి ఆ కాలంలోనే రాధ బంధుత్వం సంగతి కూడా ఆయనకి తెలిసింది.

ముఖానికి పట్టిన చెమట తుడుచుకుంటూ, మెల్లగా గదిలోకి ప్రవేశించింది రాధ. అదొక పెద్ద ఎయిర్-కండిషన్డ్ రూము. ఆ గదిలో పెద్ద బీరువాల ముందు కూర్చుని ఏకాగ్రతతో ఏదో పని చేసుకు పోతున్న పురుషోత్తమరావుగారు- ఆ క్షణంలో రాధకి చిన్న గుమాస్తా లాగ కనిపించారు. రాధ రాకని ఆయన గమనించలేదు. రాధే ఆయన దగ్గరగా వెళ్లి మెల్లగా "పెదనాన్నా!" అని పిలిచింది. ఆయన గబుక్కుని తలఎత్తి చూసి, పలకరింపుగా నవ్వి, "కూర్చో" అనేసి, తిరిగి పనిలో మునిగి పోయారు. ఎయిర్-కండిషనర్ ధ్వని తప్ప ఆ గది అంతా నిశ్శబ్దంగా ఉంది. అయిదు నిమిషాలు గడిచాక ఆయన వ్రాసింది ఒక్క సారి చదువుకుని తృప్తి చెందాక పెన్ను మూసేస్తూ, "ఏమిటే, అమ్మాయ్! ఏమంటాడు సూర్యం? నిన్ను పంపించా డేమిటి సిఫార్సుకి!" అన్నారు నవ్వుతూ.

"అబ్బే, అదేం లేదు, పెదనాన్నా. నేనే వచ్చాను సంగతి విని" అని కొంచెం సందేహించి, "ఆయన గురించి కొంచెం మీతో మాట్లాడుదామని" అనేసింది కంగారుగా. తరవాత ఎలా మొదలు పెట్టాలో తెలియక ఇబ్బందిగా మొహం పెట్టింది. చివరికి పురుషోత్తమరావుగారే మొదలు పెట్టారు. "ఇదిగో చూడమ్మా. సూర్యం చేసింది పెద్ద నేరం అని నేను అనను. అలా అని బొత్తిగా కాదూ అనలేను. సంగతి నీకు తెలిసే ఉంటుంది. ముఖ్యమైన ఫైల్సూ బీరువా తాళాలూ అవతంగా వదిలి వెళ్లిపోయాడు మొన్న రాత్రి. మా ఆఫీసులో ఓవర్ టైమ్ సంగతి నీకు తెలియంది కాదు. ఇయర్ ఎండింగ్‌లో, అదేనా తప్పనిసరైతేనే చెయ్యనిస్తాను నేను. అసలు ఈ నెల్లాళ్ళ సాయంత్రం ఆరు గంటలు దాటితే ఒక్క రోజు కూడా సూర్యం ఆఫీసులో లేడుట. మిగిలిన వాళ్ళ చెయ్యడం లేదూ పని?" అని ఆగారు షారుగులో దేనికోసమో వెతుకుతూ. అదే సమయం అని గబుక్కుని కల్పించుకోబోయింది రాధ. ఆయన వెంటనే తుంచేస్తూ, "చెపుతా, చెపుతా. అసలు సూర్యం నాకు దూరపు బంధువని తెలిసినప్పటి నుంచే అతనంటే ఎవరికీ పడటం లేదు. అలాంటప్పుడు సూర్యాన్ని రాజీనామా ఇమ్మనడానికి ఎవ్వరూ సంకోచించరు. అతని నిర్లక్ష్యానికి మధ్య నాకా పేరు? ఇదిగో చూడు. అతని బాధేమిటో చెప్పడు. అతని చాదస్తాలూ, అతని జపాలూ అతనివేగానీ ... ఊఁ ... నాకు తెలుసు నిన్ను పంపుతాడని. అతని కీ ఉద్యోగం పోయిందని బాధపడకు. నేను మరొకచోట వేయిస్తాగా? ఇంక నా కింద అతను పనిచెయ్యడం బాగుండదు" అని ఊరుకున్నారు. రాధకి ఏమీ పాలు పోలేదు. సంగతి ఇది అని చెప్పలేక పోతూంది. ఇంతలో సంతకాలకి ఎవరో క్లర్కు రావడంతో — "చూడమ్మా, ఇంక వెళ్లిరా. అయినా, నాలుగు రోజులు పోయాక ఒక సారి నాకు కనిపించమను సూర్యాన్ని. ఈ రోజు నేను బెంగుళూరు వెళుతున్నాను. రాగానే కనిపించు నాకు. తెలిసిందా? వెళ్లిరా" అని కనుబొమలతోటే క్లర్కుని ఏమిటన్నట్లు ప్రశ్నించారు. ఇంకేమీ మాట్లాడకుండా నిరుత్సాహంతో బయటకి వచ్చేసింది రాధ.

కనీసం తనకి మాట్లాడేందుకన్నా అవకాశం ఇవ్వనందుకు ఎంతో బాధ పడింది రాధ. తన భర్త పరిస్థితి తలుచుకుని అతని మీద విపరీతమైన జాలితో ఆమె కళ్లలోకి నీళ్ళు వచ్చేశాయి. అసలు తన భర్తలాంటి వాళ్ల నెందుకు పుట్టిస్తాడు దేవుడు? అని ఎంతగానో కుమిలి పోయింది రాధ.


సూర్యం.

ప్రపంచంలో వింత ప్రవృత్తులు గల ఏ కొద్ది మందిలోనో సూర్యం ఒకడు. సూర్యనారాయణ జన్మస్థలం ఒక పల్లెటూరు. పెరుగుతున్న ఊరు అనడమే సమంజసం. ఏ ఏటికా యేడు ఒక్కొక్క క్లాసు చొప్పున పెంచుతూ హైస్కూలు ఒకటి స్థిరంచేశారక్కడ. అందులోనే సూర్యం చదువు పూర్తయింది. తరగతిలో భయస్తుడు, నెమ్మదస్తుడు, అన్నిటినీ మించి చాదస్తుడూ అతనే. కానీ, స్వచ్ఛందం, ఆరోగ్యం, ముఖ్యంగా మంచితనం అతని ప్రత్యేకతలు. శ్రద్ధగా బడికి వెళ్ళడం, పక్క పిల్లల తెల్లకాగితాల మీద బొమ్మలు గీసి పెట్టడం అతని సరదాలు— అంతే.

సూర్యం చదువులో మొదటివాడు కాదు. అలాగే ఆటపాటలూ వాటిలోనూ అంతే. దీనికి అతని తలిదండ్రుల పెంపకం కారణం కావచ్చు. తండ్రి వ్యాపారం పేరు మీద అస్తమానూ ఊళ్ళు తిరిగేవాడు. ఎప్పుడూ చిల్లిగవ్వ వెనకెయ్యలేదు. పోగా ఉన్న కొద్దో గొప్పో భూమిమీద అప్పులు చేశాడు. తల్లి ఎప్పుడూ అనారోగ్యం మనిషే. తండ్రి దగ్గర సూర్యానికి చనువు లేదు. పైగా తాగి వచ్చి తన్నే తండ్రి అంటే భయం కూడాను. తల్లి అనారోగ్యం, తండ్రి ప్రవర్తన సూర్యానికి బ్రతకడం అంటే ఏమిటో తెలియకుండా చేశాయి. అతనికి ఉన్న స్నేహితులు ఇద్దరు. వాళ్ళు సూర్యానికి ఏ విషయంలోనూ తీసిపోరు. కాకపోతే కాస్త నోరున్న వాళ్ళు—అంతే.

పూజా పునస్కారాలూ తెలియక పోవడం మూలాన, ఇంట్లో భగవంతుడి గురించిన ప్రసంగాలు ఎప్పుడూ రాక పోవడం వలన సూర్యనారాయణకి భగవంతుడి ధ్యాసే ఉండేది కాదు. కానీ, అతని జీవితంలో విపరీతమైన మార్పు ఆ 'భగవంతుడు' అనబడే వాడి మూలంగానే వస్తుందని అతనెప్పుడూ ఊహించ లేదు. ఏటేటా వాళ్ల ఊళ్లో గ్రామదేవత సంబరాలు జరుగుతాయనీ, అందులో వివిధ విన్యాసాలూ, వింతలూ ఉంటాయనీ మిత్రుల ద్వారా విన్నాడు సూర్యం. అవి చూడాలని ప్రత్యేకంగా ఉత్సాహపడలేదతను. కానీ, ప్రపంచంలో ఏదో అత్యంతాసక్తికరమైనది అతను అనుభవించలేకపోతున్నాడని అతని మిత్రులు ఆ ఏడు సంబరాలకి సూర్యాన్ని వచ్చేలా ఒప్పించారు.

ఆ సాయంత్రం బడి నుంచి రాగానే స్నేహితులతోటి గ్రామదేవత గుడి చేరాడు. అప్పుడే సూర్యుడు మెల్లగా తాడితోపుల్లోంచి అస్తమించబోతున్నాడు. ఆ సాయంకాలం నీరెండలో, చెమటలు పట్టి నల్లగా నిగనిగా మెరుస్తున్న దేహాలతో ఇద్దరు మనుషులు గడ్డి గాళ్ళం పోగుచేసి మంటపెట్టి చమర్చిన డప్పులని ఆ సెగలో వేడిచేశారు. చీకటి పడుతూంది. పల్లె ముత్తైదులు పళ్లాల్లో చీరలు, పసుపుకుంకం, పళ్ళు తీసుకు వచ్చి గుడి దగ్గర చేరారు. సరిగా గ్రామదేవత విగ్రహానికి ఎదురుగా గుడి బయట ఒక మేకపోతుని రాటకి కట్టి



శిలాలయం (ఓరుగల్లు)

ఫోటో— జి. ప్రభాకర్ (హైదరాబాదు)

ఉంచారు. డప్పుల వాళ్ళు మెల్లగా మోత మొదలు పెట్టారు. ముందు మెల్లగా, తరవాత జనం మాటలు కూడా వినిపించని స్థాయికి తీసుకువెళ్ళారు. గుండెల మీద మోదుతున్నట్లున్న ఆ చప్పుడుకి సూర్యంలో భయం మొదలయింది. ఇంతలో అతని స్నేహితుడు కట్టేసి ఉన్న మేకపోతు బలి గురించి వివరించాడు. ఒక్కసారి సూర్యం వెన్నెముకలో విద్యుత్తులా భయం పాకింది. ఇంతలో పొట్టిగా, బలంగా ఉన్న ఇద్దరు రెండు కలశాల లాంటి విగ్రహాలు తీసుకు వచ్చారు. వాటికి పట్టు చీరలు చుట్టి ఉన్నాయి. వాళ్ళు బయటికి రాగానే డప్పుల వాళ్ళు వాళ్ళ దగ్గరగా వచ్చారు. విగ్రహాలు తెచ్చిన వాళ్ళు అవి వాళ్ళ తలపాగాల మీద మోపి డప్పుల మోతకి లయ బద్ధంగా అడుగులు వెయ్యడం మొదలు పెట్టారు. క్రమంగా డప్పుల ధ్వని, అడుగుల్లో వేగం అధికం అయ్యాయి. రాటకి కట్టేసిన మేకపోతు రాబోయే చావుని చూసినట్లు మెడ విరుచుకు పోయేలా తెంచుకోవడానికి విఫల యత్నం చేస్తోంది. అది చూసి సూర్యానికి నోట మాట రావటం లేదు. విగ్రహాలూ, డప్పులూ ఊళ్లో కెళ్ళిపోయాయి. ముత్తైదువులు ఊరేగా దేవికి చీరలూ, పళ్ళూ ఇస్తున్నారు. ఇంతలో ఒక నడివయస్కురాలు నుదుట పెద్ద కుంకం బొట్టుతో ఉన్న ట్లుండి — "హూ ... హూ" అని మూలుగుతూ చతికిలబడింది. జనంలో కలకలం బయలుదేరింది.

"అమ్మో! దేవత పూనిం దన్నా" రందరూను. ఇది మరొక విపరీతంలా తోచి, ఆ పూనిన వ్యక్తి కనిపించేలా కొంచెం ఎత్తులో నించున్నాడు సూర్యం. మగవాళ్ళు ఆ స్త్రీ చుట్టూ ప్రదేశం ఖాళీ చేయించి, ఆమెను "ప్రశ్నించు, తల్లీ! ఏం కావాలి?" అని అడిగారు. ఆమె హూంకరిస్తూనే పల్లెలో ఎవ రెవరు మొక్కులు తీర్చలేదో అవి జాబితా ఇచ్చింది. ఇంకా ఏం జరుగుతుందో అని బిక్కచచ్చిపోయి చూస్తున్నాడు సూర్యం. ఇంతలో మేకపోతుని పూనకం వచ్చిన స్త్రీకి, గ్రామ దేవతకి మధ్య ఉంచారు. ఇక బలి జరుగుతుందేమో అని భయంతో కళ్ళు మూసుకోవా లనుకున్నాడు సూర్యం. కానీ, ఏదో ఆసక్తి అతన్ని అలా చెయ్యనివ్వ లేదు. ఒకతను పెద్ద కత్తి బలంగా, విసురుగా మేకపోతు మెడ మీద దించాడు. తెగిన మెడలోంచి రక్తం వరదలైంది. ఈ సంఘటనతో సూర్యం పెద్ద కేక పెట్టి, స్పృహ తప్పి పడిపోయాడు. బెంబేలెత్తిపోయిన అతని మిత్రులు సూర్యాన్ని ఎలాగో ఇంటికి చేరవేశారు.

ఆ రాత్రి సూర్యానికి పెళ్ళుమంటూ జ్వరం వచ్చేసింది. అతని తల్లి ఆ రాత్రి కంటి మీద కునుకు లేకుండా అతని పక్కన కూర్చుంది, తలమీద తడి గుడ్డలు మారుస్తూ.

రెండు రోజులు పోయాక సూర్య నారాయణ ఎలా ఉన్నాడో చూడాలని వచ్చారు మిత్రులు. జ్వరం తగ్గింది కానీ, ఎక్కడలేని సందేహాలూ ఆవరించాయి అతన్ని. తల్లి లేకుండా దేవుడు, అతని శక్తులు వీటి గురించి స్నేహితుల్ని అనేక రకాల ప్రశ్నలు వేశాడు. దానితో వాళ్ళు మొక్కులు చెల్లించనిదే జరిగే ప్రమాదాలూ, శక్తులూ, సాధనలూ - ఇవన్నీ జాగ్రత్తగా ఎంతో తెలిసి ఉన్నట్లు సూర్యానికి బోధించారు. దానితో సూర్యంలో మళ్ళీ ఎక్కడో భయం మొదలైంది. అతని ఊహలో దేవుడు అంటే ఒక విపరీతమైన శక్తి. మనం ఆ శక్తిని ఆరాధించనిదే మనకి ఏ హాని అయినా చేస్తుంది. అందరి ఇళ్లలో పూజలూ, జపాలూ చెయ్యడం ఇందుకే అన్న నిర్ణయానికి వచ్చాడు. ఈ భయం అతని నరనరాల్లోనూ జీర్ణించుకు పోయింది. ఆ రోజు నుంచీ స్కూలుకి వెళ్ళే ముందూ, స్కూలు వదలగానే గుడికి వెళ్ళేవాడు. ఎంత ముఖ్యమైన పని ఉన్నా విధిగా, హడావిడిగానైనా సరే గుడికి వెళ్ళి బొట్టు పెట్టుకుని గానీ ఎక్కడా కనిపించే వాడు కాదు.

స్కూలు ఫైనలు పాసయిన రోజు, ప్రతి రోజు లాగే మామూలుగా ఉన్నాడు సూర్యం. అంటే సంతోషించలేదనికాదు. ఆ సంతోషం వ్యక్తపరచడం భయం. పాసవడం కూడా ఆ దేవుడి భిక్షేనని అతని నమ్మకం. ఆ రోజు ముందు గుడికి వెళ్ళి హృదయంలోంచి రాని నమస్కారం ఒకటి చేసి ఇల్లు చేరాడు. ఇది జరిగిన కొద్ది రోజులకే సూర్యం తండ్రి, వ్యాపారంలో గొడవలు వచ్చి, అప్పులు తీర్చలేక భార్యనీ, కొడుకునీ వదిలి ఎక్కడికో పారిపోయాడు. సూర్యం తల్లి గుండె పగిలేలా ఏడ్చింది, సూర్యాన్ని పట్టుకుని. తండ్రి ఉనికిలో చనువూ, ప్రేమా తెలియని సూర్యం తెల్లబోయి చూస్తూ ఉండిపోయాడు. సూర్యం పరిస్థితి ఎరిగి ఉన్న ఒక మాస్టారు జాలిపడి సూర్యానికి కబురు చేసి అడిగారు — "రెడ్డిగారి మిల్లులో ఉద్యోగం వేయిస్తే చేస్తావా" అని. ఆయన ఓదార్పు అర్థంకాని సూర్యం చెయ్యనన్నాడు, నామోషీగా తోచి. ఆ మాస్టారే సూర్యం ఉద్యోగం చెయ్యనన్నాడని అతని తల్లితో అంటే, ఆవిడ తెల్లబోయి, "తప్పకుండా వేయించండి, బాబూ! ఇంక మాకు వాడి రెక్కలే ఆధారం" అని బతిమాలింది. అలాగే అన్నారాయన. సూర్యాన్ని రెండు రోజులు బతిమాలిన తరవాత అతను ఒప్పుకున్నాడు ఆ ఉద్యోగంలో చేరడానికి.

ఆఫీసులో బల్ల ముందు కూర్చోగానే తెల్లకాగితం మీద మూడు సార్లు 'శ్రీరామ' చుట్టి, అయిదు నిమిషాలు చేతులు జోడించి భగవంతుడిని ధ్యానించి గానీ పని ప్రారంభించేవాడు కాదు. మిగిలిన గుమాస్తాల కిది ఆటగా ఉండేది. అందరిలోనూ ఈ భాగవతం తనకీ చిన్నతనంగా ఉన్నా, దాని వెనక భయం ఇవేమీ లెక్కచెయ్యనిచ్చేది కాదు. అసలు ఇంతకన్నా ప్రత్యేకమైనవి కొన్ని ఉన్నాయి. ఏదో వ్రాసుకుపోతుంటాడు. మధ్యలో హఠాత్తుగా ఆపేసి, ఎదురుగా ఉన్న అలమారు ముట్టుకుని వచ్చి తృప్తిగా కూర్చుని వ్రాసుకుంటాడు. అసలు అలా చెయ్యందే కలం కదల దింక. అలాగే, ఎక్కడికో వెళుతుంటాడు. రెండు దారులు కనిపిస్తాయి. అప్పటి కప్పుడు రోజూ వెళ్ళే దారిలో కాక, దారి మార్చేస్తాడు. ఇవన్నీ అసహజంగా చేస్తున్నాడని తనకి తెలిసినా, తను ఇలా చెయ్యాలనుకోవడం కేవలం తన ఊహ కాదనీ, ఏదో వింత శక్తి ప్రేరేపణ అని అతని అభిప్రాయం. శనివారం గుడికి వెళ్ళి కొబ్బరికాయ కొడితేగానీ మిల్లు చేరేవాడు కాదు, ఎంత ఆలస్యం అయినా సరే. ఇతని జాడ్యం చూసి మిల్లులోంచి తీసేశారు. తల్లికి దాదాపు మతి పోయినంత పనయింది. సూర్యం మాత్రం తను తెలిసో, తెలియకో దేవుడి విషయంలో పొరపాటు చేసే ఉంటాడన్న నమ్మకంతో గుడికి మాత్రం వెళ్ళాడు కానీ, బాధ పడలేదు. బెంగతో మంచం పట్టింది తల్లి. తను ఆట్టే కాలం బతకదేమో అన్న అనుమానం రాగానే దగ్గరి వాళ్ళని అనుకున్న ఇద్దరికి ఉత్తరాలు వ్రాయించింది ఒక సారి చూడాలనుందని. సూర్యం తల్లి పరిస్థితికి కొంచెం తల్లడిల్లాడు. దగ్గర కూర్చోవడం తప్ప మరేమీ చెయ్యలేక పోయాడు. ఉత్తరం అందుకున్న పెద్ద మనుష్యుల్లో, సూర్యం తల్లి మేనమామ ఒకడు. ఉత్తరం అందగానే సరాసరి వచ్చేశాడు. సూర్యం తల్లి ఆయన కాళ్ళు పట్టుకుని ఎలాగో అలాగ కొడుక్కి ఉద్యోగం చూపించమని ప్రాధేయపడింది. తనతో పట్నం తీసుకెళ్ళి ప్రయత్నిస్తానని నచ్చచెప్పా డాయన.

ఆయన భరోసాతోనే కన్ను మూసింది సూర్యం తల్లి. తల్లి చనిపోవడం సూర్యానికి పెద్ద షాక్ అయిపోయింది. కర్మలు, తిలోదకాలు — ఇవన్నీ అతని భయాలనీ, వాదస్తాలనీ రెట్టింపు చేశాయి. చివరికి తల్లి మేనమామ తోటి పట్నం చేరాడు ఉద్యోగానికి.

అన్న మాట ప్రకారమే సూర్యానికి ఉద్యోగం వేయించా డా బంధువు. తన



వాలు

ఫోటో— ఎస్. వై. బేంద్రె (కొల్హాపూర్)

భయాలూ, చాదస్తాలూ అలాగే వున్నా మీద రాజ్యం చేస్తూండగానే రెండేళ్ళు ఆ ఉద్యోగం చేశాడు సూర్యం. వేష భాషల్లో ఆఫీసరుకీ, గుమాస్తాకీ తేడా కనిపెట్టలేని ఈ రోజుల్లో కూడా సూర్యం పక్కా గుమాస్తాగానే ఉండి పోయాడు. శ్రద్ధగా సంస్కరించని జుట్టు, పొడుగు చేతుల చొక్కా, వదులు పంట్లాం, నుదుట గుడికి వెళ్ళిన చిహ్నం— వీటన్నిటితో యజమానుకి చికాకు కలిగించినా, ఒళ్ళు దాచుకోకుండా పని చెయ్యడం వలనా, తన నిజాయితీవలనా ఆ ఉద్యోగం నిలబెట్టుకో గలిగాడు.

ఉద్యోగం వేయించిన బంధువు అడపా దడపా సూర్యం క్షేమం కనుక్కుంటూండే వాడు. ఒక శుభ ముహూర్తాన ఆయనే ఒక టీచరు కూతురు అయిన రాధతో వివాహం జరిపించాడు సూర్యానికి. రాధ తండ్రికి ముందుగా సూర్యాన్ని అల్లుడు చేసుకోవడం నచ్చలేదు. కేవలం పేదరికం వలన కాకపోతే, రాధని రాజకుమారుడెవరైనా తప్పక వరిస్తాడన్నది అతిశయోక్తి లేని ఆయన వాదం. సందేహం లేదు. రాధ అందమైనది. అలాగే సునిశితమైన తెలివితేటలూ కలది.

వాళ్ళ వివాహానికి వచ్చిన కొద్దిమంది బంధువుల్లో ఖరీదైన బంధువు పురుషోత్తమ రావుగారు. ఒక టెక్స్టైల్ మానేజింగ్ డైరెక్టర్ అవడం కాకుండా ఆయ నొక లక్షాధికారి. ఆయనకి రాధ మీద అపారమైన ప్రేమ లేదుగానీ, అసలంటూ ఉంది. అంతకన్నా ఆమె తెలివితేటల. మీద గౌరవం అనవచ్చు. పురుషోత్తమరావుగారి దగ్గర రాధ పని చేసిన కాలంలో ఆమెతో తారసపడిన సంఘటనల్లో ఆయనకి రాధ తెలివితేటలు గ్రహించే అవకాశం దొరికింది. పెళ్ళి అవగానే రాధ, సూర్యం పురుషోత్తమ రావు గారి ఇంటికి వెళ్ళారు. సూర్యం ఉద్యోగం వివరాలు కనుక్కొని ఆయన తన దగ్గర ఒక ఉద్యోగం ఉందని చెప్పారు. తరవాత కొద్ది రోజుల్లోనే సూర్యం ఆయన దగ్గర స్టోర్ కీపర్‌గా చేరిపోయాడు.

పెళ్ళి అయిన కొద్ది రోజుల్లోనే సూర్యం ప్రవర్తనా అదీ చూసి బెంగ పెట్టుకుంది రాధ. రానురాను అతన్ని చేసుకున్నందుకు బాధపడింది కూడాను. కానీ, తన పట్ల సూర్యం చూపే ప్రేమ, స్ఫటికం లాంటి అతని మనసు ఆమెకి కొంత ఓదార్పుగా ఉండేవి. ఎప్పుడూ డబ్బు గురించి కలలు కనేది కాదు రాధ. ఐశ్వర్యం గురించి లేనిపోని ఆశలు, కలలు పెంచుకుంటే అనారోగ్యం అని ఆమెకి తెలుసు. అందుకే గుమాస్తా సూర్యాన్ని చేసుకోవడానికి వెంటనే ఒప్పుకుంది రాధ. తండ్రి పరిస్థితి అలాంటిది మరి. "పెళ్ళి కాని పిల్లని ఇంట్లో ఉంచటం కాకుండా ఉద్యోగం కూడా వెలగబెట్టిస్తున్నాడని ఊళ్ళో అంటే, అదిరిరి తండ్రుల్లాగానే ఆమె తండ్రికీ ఆమె వివాహం విషయం జ్ఞాపకం వచ్చింది. ఫలితంగా సూర్యం అల్లుడయ్యాడు.

ఎంత సరిపెట్టుకున్నా రాధ కొంత కాలం గడిచాక సూర్యం చాదస్తాలని చూస్తూ ఊరుకోలేకపోయింది. గోడ మీద గడియారానికీ, సూర్యానికీ తేడా కనిపించలేదు ఆమెకి. తెల్లారకట్టే లేవడం, స్నానం, పూజ, టిఫిన్ తినడం, ఆఫీసు, భోజనం, తిరిగి వచ్చేటప్పుడు గుడి, దారి పొడుగునా రామనామం. ఇక భరించలేక "ఏమిటీ చాదస్తం?" అని [illegible]. కానీ, సరిఅయిన సమాధానం రాలేదు సూర్యం నుంచి.


రాత్రుళ్ళప్పుడు ఇల్లు చేరుకోవాలంటే భయం సూర్యానికి. వాళ్ళ వీథిలో మధ్యగా రోడ్డు పక్క పెద్ద ఖాళీ స్థలం ఉంది. అందులో చెట్టుక్రింద చిన్న దేవత వెలిసింది. ముందుగా అది కేవలం రాతిబొమ్మ. తరవాత చందాల మీద గూడులా కట్టి తలుపు ఒకటి పెట్టారు దానికి. విశేషం ఏమిటంటే, ఆ దేవత





'సంజైమ్' అన్నిరకాల పదార్థములను జీర్ణింపజేసి ఆకలిని పెంపొందించును.
'సంజైమ్' కు ప్రత్యేకమైన నురగ నివ్వని గుణముండుట వలన వాయువులను తొందరగా నిర్మూలించి నొప్పిని అతి త్వరితముగా నివారింపజేయును.
'సంజైమ్' ఆమ్ల గుణములను సెకండ్లలో హరించును.

నేడే 'సంజైమ్' వాడి చూడండి.
క్రొత్త 4 మాత్రలు కలిగిన ప్యాకెట్టు ధర 49 పైసలు మాత్రమే




మంచి జీర్ణశక్తి అనగా మంచి ఆరోగ్యము.
ఉచితముగా మీ కోరికపై శాస్త్రీయ జ్ఞానముగల పుస్తకము ఇవ్వబడును. అన్ని పెద్ద షాపులలో దొరుకును.

యూని సాంక్యో లిమిటెడ్, బొంబే.26

PRATIBHA 1215-11-TEL

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు :
మెస్సర్స్. యూని - డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేటు లిమిటెడ్, 22, భూలాభాయ్‌దేశాయ్ రోడ్డు, బొంబాయి—26. ఫోన్ : 361391

మాహాత్మ్యం గురించి కథలు కూడా వచ్చాయి. బలుబూ అవీ తీసుకునే జ దేవతంటే సూర్యానికి చచ్చే భయం. అందుకని సాధారణంగా నలుగు రైదు గురు తిరుగుతుంటే తప్ప రాత్రుళ్ళు ఆ వీధిలో తిరిగే వాడు కాదు. ఒక వేళ తప్పనిసరయితే పరుగెత్తినంత పని చేసే వాడు. అటువంటప్పుడు తనలో కంగారూ అవీ రాధ కనిపెట్టకుండా ఉండాలని నానా ప్రయాసా పడేవాడు.

ఒక సారి అటువంటి పరిస్థితే ఎదు ర్కోవలసి వచ్చింది సూర్యానికి. కానీ, అదే తన ఉద్యోగం పోవడానికి కారణం అవుతుం దనుకోలే దతను. ఇయర్ ఎండింగ్ మూలాన అందరూ ఓవర్ టైమ్ చేస్తున్నారు. రాత్రి ఇంటికి ఆలస్యంగా వెళ్లవలసి వస్తుందని వరసగా నాలుగైదు రోజులు ఆరు దాటగానే ఆఫీసు వదిలి వెళ్లిపోయాడు సూర్యం, ఏదో వంకను. మిగిలిన వాళ్లకి ఇది కిట్టక రిపోర్ట్ చేశారు ఎకౌంట్స్ ఆఫీసరుకి. ఆయన విపరీతంగా చీవాట్లు పెట్టి ఇకముందు ఇటువంటిది జరిగితే సహించనని హెచ్చరించాక తప్పనిసరి అయింది సూర్యానికి ఆఫీసులో కూర్చో వడం. మిగిలిన సెక్షన్ల వాళ్లంతా ఆ రోజు మామూలుగా ఎనిమిది గంటలకి వెళ్లి పోయారు. స్టాక్ వాల్యుయేషన్ తోనూ, బకాయిపడిన పని ఉండడంతోనూ సూర్యానికి ఇంకా ఆఫీసులో కూర్చోక తప్పలేదు. ఆ సమయానికి కాస్టింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఒకడు, బయట ప్యూను, తరవాత సూర్యం మాత్రమే ఆఫీసులో ఉన్నది. అప్పటిదాకా పని చేసుకుపోతున్న సూర్యానికి తను ఇంటికి వెళ్ళేసరికి ఏ పదిన్నరో, పదకొండో అవుతుందని గుర్తొచ్చింది. అంత రాత్రి ఇంటికి ఎలా వెళ్లడం అన్న ఊహ బాధిస్తుంటే, మరో పక్క అనంకల్పి తంగా పని కొనసాగిస్తున్నాడు. పొద్దుట ఎప్పుడో తిన్న టిండి. అతనికి నీరసంగా అనిపించింది. ఎదురుగా చెయ్యవలసిన పని చూస్తుంటే ఇంక ఒక్క అక్షరం కూడా కదలడం అసంభవం అనిపించిం దతనికి. కాసేపు పెన్ను మూసేసి వేళ్లు విరుచుకుని చేతులు కట్టుకుని కూర్చు న్నాడు. ఎదురుగా గోడ మీద టెక్స్ టైల్ ఫౌండరు ఫోటో ఒకటి ఉంది, గుబురు మీసాలతో, లోతుకుపోయిన కళ్ళతో. మరి కాసేపు దానికేసి చూస్తే అందులో మనిషి దిగివచ్చేస్తాడా అన్న ట్లనిపించింది సూర్యానికి. చుట్టూ బల్లలు, బీరువాలు, ఫైళ్ళు మౌనంగా ఈజిప్షియన్ మమ్మీలలాగా ఉన్నాయి. ఆ నిశ్శబ్దపు వాతావరణంలో ఉన్నది

తనొక్కడే అన్న భావం అతనిలో గాభరా పుట్టించింది. గంట క్రితం వేళ్లు నెప్పి పుట్టి, చేతులు లాగుతుండగా అతని కో ఊహ కలిగింది— "పురాణాల్లో లాగ ఏ దేవతో ప్రత్యక్షమై గుట్టలుగా పడి ఉన్న ఫైళ్ళు లేసి చకచకా పనిచేసి పెడితే?" అని. ఇప్పుడు హఠాత్తుగా ఆ ఊహే భయంకరంగా తోచింది, ఆ ఊహే నిజం కాదుకదా అని. దానితో అతని గుండె వేగం హెచ్చింది చుట్టూ తాళ్లతో కట్టిన ఫైళ్ళు వాటంతట అవే విప్పుకుని కదిలి వరసగా పేర్చుకుంటు న్నట్టు, పెన్ను గాలిలో కదులుతూ పనిచేసేస్తున్నట్టు ఊహిం చాడు. అది కేవలం తన ఊహే అని తెలిసినా పచ్చి నిజంలా తోచింది. మనసు మళ్లించుకోవాలని పెన్ను బలంగా పట్టు



ఫోటో — ... సుబ్రహ్మణ్యం (...)

కుని పని ప్రారంభించాడు. కానీ, వెనక నుంచి బీరువాలు కదులుతున్నట్లు, ఫైళ్ళు ఎగురుతున్నట్లు — ఇలా రక రకాల ఊహలు వచ్చాయి.

ఒక కాగితం మీద పెన్ను కదలలేదు. బయటికి వెళ్లిపోవడం తప్ప మరో మార్గం తోచలే దతనికి. ముందున్న ఫైళ్లు సర్దేసి తాళాలు వేసి వెళ్లిపోవాలని నిశ్చయించుకొన్నాడు. కానీ, కాళ్లలోంచి వణుకు వచ్చి, వెనక నుంచి ఎవరో తరుముతున్నంత కంగారు కలిగేసరికి ఆవేమీ చెయ్యలేక గబగబా బయటికి వచ్చేశాడు. సూర్యం అడుగుల చప్పుడుకి కునికిపాట్లు పడుతున్న ప్యూన్ ఉలిక్కి పడి లేచాడు. "వెళ్లిపోతున్నారా, సార్?" అన్న అతని ప్రశ్నకి సమాధానం కూడా ఇవ్వకుండా వేగంగా వెళ్లిపోయాడు సూర్యం. ప్యూన్ గొణుక్కుంటూ

విసుగ్గా ఆఫీసు ఎలా ఉన్నది అలాగే తాళం పెట్టేశాడు. ఆ రాత్రి వర్షం, గాలి బీభత్సం చేశాయి. అందుచేత తప్పని సరిగా ఒక హోటల్లో దూరి కూర్చు న్నాడు సూర్యం. వాన వెలిసింది. ఇంకా ఆలస్యం అయిపోయింది సూర్యానికి. వాళ్ల వీధి చేరేసరికి పదకొండు అవనే అయింది. ఒక విధమైన ఉడుకుమోత్తనంతో పరుగు లంకించుకున్నాడు చివరికి మొత్తానికి ఇంటికి చేరాడు. అదృష్ట వశాత్తు రాధ ఎదురవలేదు. మెల్లగా కుర్చీలో కూలబడ్డాడు. ఆయాసం ... కూర్చోలేక పోయాడు. కళ్ళు మూసుకుని లెంపలు వేసుకున్నాడు. ఇదంతా రాధ గమని స్తుందని తెలియదు దతనికి ముందు. కానీ కళ్ళు తెరిచేసరికి ఉగ్రకాళిలా

ఉన్న రాధని చూస్తే అతనికి గుండె ఆగినంత పనయింది. రాధ మాట్లాడ కుండా లోపలికి పోయి మౌనంగా అతనికి భోజనానికి ఏర్పాటు చేసింది. మెల్లిగా భోజనం ముగించే సమయానికి మొదలు పెట్టింది అసలు విషయం.

"అన్నట్టు, ఇందాకా ఏమిటి పెద్ద పులి తరుముకు వచ్చినట్టు వచ్చారు? ఏమయిందని?" చెయ్యి తుడుచుకుంటూ ఆమె కేసి చూశాడు. ఆమె కళ్లలో అగ్ని కురుస్తుండడం చూచి మాట్లాడ లేదు.

"ఏం, మాట్లాడరేం? లేదా, ఏమైనా దుష్టశక్తులు వెంబడించాయా? మీ గురించి వీధి వీధంతా ఏమనుకుం టున్నారో ఒక్కసారైనా పట్టించుకో వలసిన అవసరం మీకు కలగలేదు" అని

అగింది. అసలే ఉడుకుమోత్తనంగా ఉన్న సూర్యానికి ఒళ్ళు మండింది.

"ఏం? ఏమనుకుంటున్నారు? ఎవడి ఇష్టం వాడిది. నా దగ్గర అనమను, చూస్తాను" అన్నాడు భరించలేక. తర వాత భార్యని కోసేపు తిట్టాడు అయినా, రాధ ఊరుకోలేదు. ఏవో అనబోయింది. ఇంతలో సూర్యం రెండు చేతులూ ఎత్తి నమస్కారం పెట్టి, "ఈ వేళకి విడిచి పెడతావా?" అని గట్టిగా అరిచాడు. ఒకసారి విసుగ్గా చూసి వెళ్లిపోయింది రాధ.

మరునాడు ఉదయం సూర్యం ఊహించి నంతా జరిగింది. ఎలా ఉన్న కాగితాలు అలా విడిచెయ్యడంతో గదంతా చిందర వందరగా పడిపోయాయి గాలికి. తన ఫైళ్ళ మాటెలా ఉన్నప్పటికీ కిటికీ దగ్గరగా ఉన్న బల్లల మీద కాగితాలు వర్షానికి తడిశాయి. తను ఆఫీసుకి రాగానే తన రూము చుట్టూ చేరిన జనం, ఉగ్రనరసింహావతారం ఎత్తిన స్టోర్స్ సూపర్‌వైజరు గొంతు ఏదో రాగల ఉపద్రవాన్నే సూచించాయి సూర్యానికి. తను కళ్లబడగానే ఇంకా విపరీతంగా స్థాయి పెంచి అరవడం, సూపర్‌వైజర్ తనని రాజీనామా ఇమ్మని అడగడం, ముఖ్యంగా పురుషోత్తమరావు గారి ఉత్తర్వుమీదనే ఇలా జరిగిందన్న విషయం కలలో చూస్తున్న ట్లనిపించిం దతనికి. కలలో జరిగినట్లే రాజీనామా వ్రాసి అప్పచెప్పి తిరుగుముఖం పట్టాడు ఇంటికి సూర్యం.

జీవితంలో మొదటిసారిగా అతనికి ఉద్యోగం పోవడం విచారాన్ని కలిగించింది. కారణం—ఇప్పుడు తను ఒక్కడు కాదు. ఒక నిర్భాగ్యురాలు తనని ద్వేషిస్తూనో, ప్రేమిస్తూనో తన మీద ఆధారపడి తనతో ఉంటూంది. అయినా, రాధ ద్వేషించినా ఆశ్చర్యం లేదు. పెళ్లయిన కొత్తలో ఎంత సరదాగా ఉండేది! ఎన్ని కబుర్లు చెప్పేది! ఎన్ని పథకాలు వేసేది తమ భావి కోసం! తనేం చేశాడు చివరికి? తనని గురించి, తన భయాల గురించి ఎప్పుడైనా తన భార్యతో చెప్పుకున్నాడా? భార్యకంటే ఆప్తు లెవరి కున్నారు? మరి ఎందుకు సందేహించాడు తను? చిన్నతనంగా ఉంటుందని, తన వ్యక్తిత్వం మీద రాధకి చిన్నచూపు పడుతుందనేనా. భర్త అసలు గుమాస్తా ఉద్యోగమూ చేస్తున్నది లేదా పూజారివనా అన్న సందేహం వచ్చే పరిస్థితికి తెచ్చాడు రాధని తను. ఇప్పుడూ ఉద్యోగం పోయి నట్టు ఎలా చెప్పడం రాధకి? నిన్న రాత్రి సంగతి ఏమని చెప్పగలడు? భయం వలన అనా? నిర్లక్ష్యం వల్ల అనా?

మొదటిది చెపితే లోకువ, రెండోది చెపితే అసహ్యమూ కలగవూ రాధకి? ఏమైనా ఒక బలహీనత తనలో ఉన్నప్పుడు కాలం ప్రభావం వల్లనో, దేవుడి మహిమ వల్లనో అవి తగ్గాలి. అంతేగానీ ఈలోగా తన్ని చూసి లోకం ఏమనుకున్నా— అఖరికి భార్యకూడా—తను ఏం చెయ్యగలడు, భరించడం తప్ప? ఇలా ఆలోచించు కుంటూ ఇల్లు చేరాడు సూర్యం. పొద్దుటి నుంచీ రాధ కనిపించనేలేదు ఆమెని పొద్దుటే పలకరించడానికి మనస్కరించక, జీవితంలో మొదటిసారి ఉద్యోగం మీద భయంతో స్నానమైనా చెయ్యకుండా, ఫలహారమైనా తీసుకోకుండా ఆఫీసుకి వెళ్ళాడు. ఎటొచ్చీ వీటికి ఫరవాలేదు గానీ, ఈ రోజు గుడికి వెళ్ళలేదు. ఇంటికి రాగానే రాధ కనిపించలేదు. లోపల అలికిడి కూడా ఏమీ లేదు.

కలిగాయి. కళ్ళు చిపిరి పుంచే ఆమెని చూశాడు. ఆమె నీరసంగా, కోపంగా ఉంది. ఇక భోజనం చెయ్యనప్పుడు కాళ్ళు కడుక్కోవడం దండుగ అన్నట్లు దారి ముందు గదిలోకి మార్చాడు.

"మీతో మాట్లాడాలి" అంది రాధ. బిక్కచచ్చిపోయి ఏమి టన్నట్లు చూశాడు.

"నడవండి ముందు గదిలోకి. నేనూ వస్తున్నా" అంది లేస్తూ. అంకల్పి తంగా వచ్చి కుర్చీలో కూర్చున్నాడు. రాధ వెనకే వచ్చింది. ఒక చపటలా కూర్చున్న భర్తని జుగుప్సతో చూస్తూ ప్రారంభించింది.

"మీకు ఇంట్లో ఒక పనిమనిషి అవసరం ఎంతేనా ఉంది. భార్య అవసరం లేదులెండి. అది తెలియడాని కిన్నాళ్ళు పట్టింది నాకు. మీకు స్నానాలకి, జపాలకి, భోజనానికి ఒక వంటలక్కో, పనిమనిషో ఇక ఇన్నాళ్ళూ పనిమనిషిగా నేను నిర్వర్తిస్తున్న బాధ్యతల్లో మిగిలిపోయిందల్లా పాలవాడికి పాతికా, కిరాణాకొట్టు దగ్గర దగ్గర పదిహేనూ, ఇంకా ఉన్నాయి చిల్లర వేవో. లెక్క తీశాలెండి. రేపో, ఎల్లుండో మీరు జీతం తీసుకోగానే ఆ అప్పులు తీరిస్తే నా బాధ్యత తీరుతుంది. మీ జీతం. . ." అని ఇంకా వ్యంగ్యంగా పోతున్న రాధ—

"నా ఉద్యోగం ఊడింది" అన్న సూర్యం కేకతో ఆగిపోయింది. రాధ తెల్లబోయింది సూర్యం ముఖంలోని తీవ్రతకి. అంతవరకూ కట్టిన ఆనకట్టలు తెంచుకుని వచ్చేసింది దుఃఖం సూర్యానికి. ఎదురుగా శూన్యంలోకి చూస్తున్న సూర్యం ఒక్కసారి చేతుల్లో ముఖం కప్పుకుని భోరుమన్నాడు. తన బలహీనతలు, తన తత్త్వం ఇక రాధకి చెప్పి నమ్మించడం లోని విశేషం. రాధ పరిస్థితీ అదే. ఆమె చూస్తూ ఊరుకోలేక పోయింది. అతన్ని సమీపించి, "ఏమండీ!" అంది. అతను తలఎత్తలేదు. అయినా, అందమైన, అమాయకమైన అతని హృదయాన్నీ, ముఖాన్నీ తలచుకుంటే రాధకి ఆవేశ పూరితమైన ప్రేమ కలిగింది.

అతని జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి అతని కళ్ళు తుడవాలని చూసింది. తలఎత్తి కన్నీళ్ళ మధ్య ఆమెని చూశాడు సూర్యం. ఆమె కళ్ళలో లాలించే ప్రేమ జ్యోతిలా ఉంది. ఒక్కసారి ఆమెని వాటేసు కున్నాడు. మాటలు లేని భావాలు అంద జేసుకున్నారు వాళ్ళు ఆ కౌగిట్లోనే.

సూర్యానికి జీవితంలో ఎప్పుడూ అంత సంతోషం కలగలేదు. అసలు వాళ్ళిద్దరికీ ఆ రోజే వివాహం జరిగినట్లు అనిపించింది అతనికి. ఆ రాత్రి చాలా వివరంగా రాధకి తన కథంతా చెప్పాడు. రాత్రుళ్ళు తనెందుకు పరుగెత్తుకు వస్తాడో, వాళ్ళ వీథిలో దేవతంటే తన కెందుకు భయమో ఇలా చిన్న చిన్న సంఘటనలు, చిన్నతనం మొదలు ఉద్యోగం పోవడం దాకా వివరంగా చెప్పాడు. రాధకి కొత్తగా, వింతగా, ఆశ్చర్యంగా, జాలిగా అనిపించింది.

"ఏమండీ, పోనీ, నేను వెళ్ళి ఒకసారి పెదనాన్నతో మాట్లాడి వస్తే?" అంది పురుషోత్తమరావుగారిని ఉద్దేశించి.

"లాభం లేదు, రాధా. ఇప్పుడు ఏ కారణం చెప్పినా జరిగిన దీభత్సానికి సబబుగా ఉండదు. నా ఖర్మ అంతే. కానీ, ఈ రోజు నీకు చెప్పుకోవడంతో నా వ్యథ చాలామటుకు తీరినట్లే. మరోక చోట ప్రయత్నిస్తాలే. నాకు వెయ్యి ఏనుగుల బలం ఉంది ఇప్పుడు. 'చాలా రాత్రయింది. ఇక పడుకో" అన్నాడు.

అయినా, రాధ ఆ రాత్రి నిద్ర పోలేదనే చెప్పాలి. పురుషోత్తమరావుగారిని కలుసు కుని తీరాలనుకుంది. ఆయనతో ఏం మాట్లాడాలో ఆలోచిస్తూ తెల్లవారు తుంటే నిద్ర పోయింది రాధ. సూర్యం రాధకంటే ముందే లేచి ఎక్కడికో వెళ్ళాడు. రాధ నిద్రలేచి సూర్యం ఎక్కడికి వెళ్ళాడా అనుకుంది. మామూలుగా తన దినచర్య ప్రారంభించి ఆలోచనలతోనే హడావిడిగా వంట, భోజనం ముగించి పురుషోత్తమరావుగారి ఆఫీసుకు పరుగు తీసింది.

మొత్తానికి సూర్యానికి ఉద్యోగం పోయిన సందర్భంలో రాధ ఇన్నాళ్ళకి మళ్ళీ పురుషోత్తమరావుగారి ఆఫీసులో కాలు పెట్టింది. కానీ, ఆయనే విముఖత చూపించటం ఆమెకి చాలా బాధ కలిగించింది. పైగా, ఆయన మాట్లాడ టానికి లేకుండా బెంగుళూరు ప్రయాణం



నీరసంగా కుర్చీలో చతికిలబడి ఆలోచన సాగించాడు. ఇంతలో యథాథావంగా ముందు గదిలోకి వచ్చిన రాధకి ఆ వేళప్పుడు భర్త ఇంట్లో ఉండడం ఆశ్చర్యం కలిగించినా, భర్త పొద్దుటి నుంచి ఏమీ తీసుకోలేదని తెలిసినా, కావాలనే ముభావంగా లోపలికి వెళ్ళి పోయింది. సూర్యానికి చంటిపిల్లవాడిలా దుఃఖం ముంచుకు వచ్చింది. ఎలాగో ఆపుకుని లోపలికి వెళ్ళాడు. భార్యతో ఉద్యోగం సంగతి ప్రస్తావించడం గండంలా తోచిం దతనికి. ముందు మాట్లాడించి చూడాలని—"నాకు భోజనం వడ్డించు. కాళ్ళు కడుక్కుని వస్తా" అని ముందు కెళ్ళబోయాడు. కానీ, వెంటనే—"ఈ పూట వంట చెయ్యలేదు" అన్న సమాధానం రాగానే అతనికి ఆశ్చర్యమూ, భయమూ

కావాలి. దాన్ని చూడమని నాకు తెలిసిన ఇద్దరు ముగ్గురితో పొద్దుటే చెప్పను. కానీ, చూడండి, నాకు భర్త కావాలి— గుమాస్తా అయినా, కిళ్ళీకొట్టువాడైనా. నే నంటూ ఇంట్లో ఉన్నానని గుర్తించే వాడు చాలు నాకు. అందుకని ఎవరికి కావలసిన ఏర్పాట్లు వాళ్ళు చేసుకోవడం మంచిదని నా ఊహ" అని ఆగింది. సూర్యం మతి పోయినవాడిలా వింటు న్నాడు. అసలు ఎంత వినిపించుకున్నాడో ఏమో? బలవంతంగా దుఃఖాన్ని మాత్రం ఆపుకుంటున్నాడు. రాధకి వినుగెత్తి పోయింది అతని తీరు చూసి.

"నా పిచ్చి కాకపోతే ఈ వాగుడంతా ఎందుకు! ఇంతకీ నేను మా నాన్నగారి దగ్గరికి వెళుతున్నాను. తరవాతే ఆలోచించుకుంటూ ఏం చెయ్యాలి అని.

బ్రహ్మతరంకూడా కాదు అని అతనికి అనిపించగానే దుఃఖం వరదలు అయి పోయింది. తల్లితండ్రులు పోయినప్పుడు కూడా అలా రోదించలేదు సూర్యం. రాధ విపరీతంగా షాక్ అయిపోయింది. తన నోరుకదా ఇంత పని చేసిందని తల్లడిల్లింది. తన భర్త అన్న మాట అటు ఉంచి, ఒక మగవాడు ఉద్యోగం పోవడం వంటి భయంకరమైన స్థితిలో ఉండగా అతన్ని బాధ పెట్టే హక్కు తన కేముంది? అందుకే సమయం, సందర్భం అంటారు. ఇలా సాగిపోతున్న రాధ ఆలోచనలు ఆమెని కరిగించి వేశాయి. కొందరు వ్యక్తుల్ని చూస్తే అసహ్యంగా అనిపించదు. అయినప్పటికీ వాళ్ళు అతి దీన పరిస్థితుల్లో ఉంటే మనం జాలిపడి తీరతాం. అది మానవత్వం


ఒకటి పెట్టుకున్నారు. ఆమెకి పురుషోత్తమ రావుగారి నెలాగైనా సరే గెలిచి భర్త ఉద్యోగం నిలబెట్టాలని పంతం ఎక్కువైంది. ఇంట్లో భర్త పరిస్థితి చూస్తే ఆమెకి మతి పోతూంది.

ఉద్యోగం పోయాక సూర్యం పద్ధతి మారిపోయింది. ముఖ్యంగా రాధతో తన బాధ చెప్పుకున్నాక అతని తీరు మారింది. ముఖంలో ఏదో దిగులు. గుడికి వెళ్లడం గానీ, ఇంట్లో పూజలు గానీ—ఇవేవీ చెయ్యడం లేదు. ఒక విధమైన వేదాంతంలోకి వచ్చేశాడు. అలా అని ఒక్కొక్కసారి బెదిరిపోతుంటాడు— ఈ శక్తులన్నీ ఒక్కసారే తన మీద దాడిచేస్తే అని. ఒక్కొక్కసారి లొంగిపోయి మొక్కులు పెట్టుకునే స్థితికి వస్తాడు. కానీ, బలవంతంగా మానెయ్యాలని నిర్ణయించుకుని తనలోని తిరుగుబాటు తత్వానికి తనే బెంబేలెత్తిపోతుంటాడు.

ఆ రోజు పురుషోత్తమరావుగారు తిరిగి వచ్చారు బెంగుళూరు నుంచి. రాధ ఆ సాయంత్రమే ఆయన్ని కలుసుకుంది ఆత్రతగా. జాగ్రత్తగా, ఆయన పూర్తిగా అర్థం చేసుకునేలా క్లుప్తంగా సూర్యం కథని ఆయనకి చెప్పింది. సైకోఎనలిస్ట్‌లా చాలా భాగం జాలితో నింపింది. చివరికి, ఆయన అంత భారీ శరీరంలోనూ లోతుల్లో ఉన్న గుండెని కొంచెం కదప గలిగింది రాధ.

"పురాణాల్లో సీతా, సావిత్రీ—వీళ్లే పతివ్రతలని నమ్మాను. ఈ కాలంలో కూడా తార్కాణంగా నువ్వు ఉన్నట్లున్నావే!" అని గట్టిగా నవ్వేసి, "చూడమ్మా, బాగానే ఉంది సూర్యం సంగతి. అయితే, చాలా ధీరుడన్న మాటే. ఏమైనా నాకు ఒకటి, రెండు రోజులు—అబ్బే! ఎందుకూ? ఒక్క రోజు ఆలోచించవలసి ఉంటుంది. మరి నా ఎడ్మినిస్ట్రేషన్ సంగతి నే నాలోచించవద్దూ? మొత్తానికి తిరిగి వెయ్యడానికే ప్రయత్నిస్తాను సూర్యానికి అదే ఉద్యోగం. నాకు మాత్రం అతని మీద వేరే ఇదేముంది? ఈ ఉద్యోగం పోనట్లే అనుకో. ఒకవేళ వీలులేని స్థితి వస్తే ఒక్క వారం రోజుల్లో మరో చోట నే వేయిస్తా. ఏమమ్మా" అన్నారు పురుషోత్తమరావుగారు. రాధలో ఆనందం తరంగాలుగా వచ్చేసింది. అదే వ్యక్తమయింది ఆమె ముఖంలో.

ఆయన పాదాల మీద పడిపోదామనుకుని, "అతి వినయం. . ." అని అనిపించుకోవడం ఇష్టంలేక హృదయపూర్వకంగా చేతులు జోడించి నమస్కారం చేసి, "వస్తా, పెదనాన్నా" అంది కళ్లనీళ్లతో.



కనులపండువు

ఫొటో— నాగేష్ (హైదరాబాదు)

చీకటి పడుతూంది. పడక కుర్చీ లోంచి లేచాడు సూర్యం. చీకట్లో తడిమి లైటు వేశాడు. ఒక వింత భావం ఉంది అతని మొహంలో. బాగా ఏడ్చినట్లున్నాయి కళ్లు. కానీ, చాలా సేపటి క్రితం మాట అది. ఇప్పుడు నిర్లక్ష్యంతో బాటు ఒక తిరుగుబాటు ఉంది ఆ మొహంలో. లోపల పూజా మందిరంకేసి నడిచాడు. రెండు రోజుల నుంచి పూజ లేక వత్తులు కొడిగట్టి ఉన్నాయి. ముందుకు వంగి ఒక చేత్తో దేవుడి పటాన్ని, మరో చేత్తో దీపం కుందెన్నీ తీశాడు. విసురుగా వీధిలోకి వచ్చాడు. ఎవరూ లేరు వీధిలో. ఆ తెచ్చిన వస్తువుల్ని బలంగా, దూరంగా గిరవాటేశాడు. గబగబా ఇంట్లోకి వచ్చాడు. అతని ముఖంలో ఇప్పుడు ఏదో వెర్రి నవ్వు దాచుకోవడానికి చేస్తున్న ప్రయత్నం ఉంది. ఇల్లంతా లైట్లు వేశాడు. కాసేపు దొడ్లో కొబ్బరిచెట్టుని ఆనుకుని ఆలోచించాడు. అతనికి భయాన్ని కలిగించే చెట్టుకింద దేవతని చూడా లనిపించింది హఠాత్తుగా. వెంటనే మరొక భయంకరమైన ఊహ కలిగింది. మళ్లీ మొహంలో నవ్వు పోయింది. విసురుగా ఇంట్లో కెళ్లి అన్ని మూలలా వెతికాడు— పెద్ద ఇనపసామాను గానీ, రాయిగానీ దొరుకుతుందా అని. రుబ్బురోలు, దాని పాత్రం కనిపించాయి. వెంటనే ఆ పాత్రాన్ని ఒక తువ్వాలుతో చుట్టి గబగబా వాళ్ల వీధిలో దేవత చెట్టు దగ్గరికి వచ్చేశాడు. చెట్టుకింద గూడు, గూట్లో దేవత నిశ్చలంగా ఉన్నాయి. ముందున్న దీపం వెలుగులో దేవతని మొదటిసారిగా సరిగ్గా చూశాడు. అతని ఉద్వేగంలో భయం కలగలేదు. గూడు కున్న తాళం లాగాడు. వచ్చేసింది.

గూడు తెరిచి ముందుగా దీపం ఆర్పేశాడు. అటూ, ఇటూ చూశాడు ఎవరైనా వస్తారేమోనని. మెల్లగా తువ్వాలు లోంచి పాత్రం తీశాడు. తరువాయి కార్యక్రమం ఆ దేవి విగ్రహాన్ని చితక్కొట్టడమే. అతని కాళ్లూ, చేతులూ అమితంగా వణుకుతున్నాయి. ఇంతలో వీధి చివర ఎవరో కనిపించారు ఇటే వస్తూ. గబుక్కున రాయి దించేసి, ఏమీ ఎరగనట్లు నించుండిపోయాడు. ఆ వస్తున్న వ్యక్తి రాధ. సూర్యాన్ని గమనించకుండా వెళ్లిపోతూంది. కానీ, సూర్యం రాధే వస్తున్నదని గ్రహించాడు. చప్పట్లు కొట్టి గట్టిగా "రాధా!" అని పిలిచాడు. పడుస్తున్న రాధ భర్త గొంతు



కనిపెట్టి ఆగింది ఆశ్చర్యంతో. ఆ పిలుపు నిర్ధారణ చేసుకునేలోగా మళ్లీ పిలిచాడు సూర్యం. రాత్రివేళ ఆ చెట్టు కింద సూర్యాన్ని చూసి ఆమెకి మతి పోయింది. ఒక్క పరుగులో అతన్ని చేరింది. నడుంమీద చేతులు పెట్టుకుని ఆయాసపడుతూ నించున్న సూర్యాన్ని చూసి ఆమెకి మాట రాలేదు. తరవాత తేరుకుని అడిగింది:

"ఏమండీ. . . ఏమి టిదంతా?"

సూర్యం ఒక్కసారి రాధ కేసీ, కాసేపు దేవత కేసీ చూసి గట్టిగా నవ్వేశాడు.

"పద. అంతా చెపుతాను. కంగారు పడకు. నేను బాగానే ఉన్నాను" అని రాధ భుజంమీద చెయ్యి వేసి ఇంటికి బయలుదేరాడు.

"నువ్వెళ్లిపోయావా? నాకు మతి పోయింది. ఆలోచనలతో తల పగిలి పోయింది. ఈ వేళ నేను మరో జన్మ ఎత్తాను, రాధా. ఇక ఏ దేవుడికీ, ఏ దేవతకీ భయపడవలసిన అవసరం లేదు నాకు. ఇంతకీ నాలిక బయట పెట్టి మంచి నీళ్లడిగితే, దేవతలకి రక్తం ఇస్తారేమో అనిపిస్తూంది నాకు. దేవుళ్లేం చేస్తారు? మనిషిని మార్చే శక్తి మనిషికే ఉంది. చూడు, ఒక బలహీనత వల్లకదా నా ఉద్యోగం ఊడింది? అదెవరు అర్థం చేసుకున్నారు? అందుకే ఎదుటివాడికి అర్థమయ్యేలా మన ఏడుపు మనం ఏడవాలి. ఇదీ వేదాంతసారం నేను ఈ రోజు గ్రహించినది. చూస్తూ ఉండు. రేపటినుంచీ ఉద్యోగ ప్రయత్నం మొదలు. నువ్వు ఏమీ బెంగ పెట్టుకోకు. కొంచెం ఆపరా ఇయ్యి, చాలు." ఇలా సాగిపోతున్న భర్త ధోరణికి రాధకి పిచ్చి ఆనందంతో కేకలు వెయ్యాలనిపించింది. వెర్రి సంతోషంలో భర్తను వాటేసుకుంది.

"ఎంత మారిపోయారండీ ఒక్క రోజులో! అసలు మీ ఉద్యోగం పోందే? ఇప్పుడే పురుషోత్తమరావుగారి ఇంటికి వెళ్లి ఆ విషయమే తెలుసుకుని వస్తున్నా" అంది.

సూర్యానికి ఆనందం, ఆశ్చర్యం కలిగాయి. అసలు ఈ రోజునుంచీ ప్రపంచంలో అన్నీ మంచిగానే జరగాలని ఏ పంచాంగంలోనో ఉందేమో ననిపించిందతనికి. అసలు తిరిగి వచ్చిన ఉద్యోగం కన్నా, పోగొట్టుకుని తిరిగి పొందిన నిధిలా తోచింది రాధ అతనికి.

ఇద్దరూ చిన్నతనంలో స్కూలుకి వెళ్లే పిల్లల్లా చేటాపట్టాలు వేసుకుని, చుట్టూ లోకాన్ని, ఆశ్చర్యపోయే సంఘాన్ని విస్మరించినట్లు కలల్లో తేలుతూ ఇల్లు చేరుకున్నారు. ★